




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 13 నవంబర్ 2025


# ఘనంగా రుక్మిణి పాండురంగ స్వామి జాతర

## పాల్గొన్న టి జి ఐ సి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి.



**కంది,నవంబర్ 12: ( మేజర్ న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవ వేడుకలు మంగళవారం అర్ధరాత్రితో ముగిశాయి. గత మూడు రోజులుగా ఉత్సాహంగా సాగిన ఈ జాతరకు భక్తులు, సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ప్రాంగణం నిండిపోయింది.ఆలయ అర్చకుల నేతృత్వంలో విద్యుత్ దీపాలతో అలంకరించిన రథాన్ని గ్రామ ప్రధాన వీధుల్లో భక్తులు ఘనంగా ఊరేగించారు. రథం వెంబడి నడుస్తూ భక్తులు "పాండురంగ, విఠల" నినాదాలతో ప్రాంతాన్ని మారుమ్రోగించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు చిన్న సాయి శ్రీరామ్ ఆధ్వర్యంలో బాణాసంచా ప్రదర్శన, ఎల్‌డి వెలుగులు, సంగీత కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు కొత్త చాయ చేకూర్చారు. ప్రముఖ కళాకారుల వినోదాత్మక ఆటపాటలు, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.జాతర చివరిరోజు నిర్వహించిన రావణ దహన ఘట్టం సందర్శకులను అలరించింది. ఆ ఘట్టాన్ని తిలకించి భక్తులు కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై రథోత్సవ వేడుకలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. జాతర విజయవంతంగా పూర్తి కావడంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చేర్యాల ఆంజనేయులు, మాజీ సర్పంచి ప్రవీణ్, బ్లాక్ ప్రెసిడెంట్ రఘు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు

**ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి.**

**తాసిల్దార్లు తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి.**

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు.రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు.ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు.అనంతరం వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని



మిగతా 2 లో..

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**అనారోగ్యంతో, ప్రమాదాలతో బాధపడిన కుటుంబాలకు ఆర్థిక సాయం**

**"ప్రజల కష్టాల్లో నేనున్నా" చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన అనారోగ్య, ప్రమాదాలు, మరణాల నేపథ్యంలో బాధిత కుటుంబాలను టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి, వారికి ధైర్యం చెప్పి, సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటమ్మకు ఆర్థిక సాయంమండలంలోని గంగారం గ్రామానికి చెందిన వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఇంటి వద్ద పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మరణించిన సుదర్శన్ కుటుంబానికి సానుభూతి టీవలే మరణించిన సుదర్శన్ కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించి వారికి



మిగతా 2 లో..

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పల్లెల్లో వెలుగులు

**అలియాబాద్ పంచాయతీ భవనం**

**, హైమాక్స్ లైట్లు రూ.26 లక్షల వ్యయంతో పనులు ప్రారంభం**

**సొసైటీల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**




**కొండాపూర్, మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రూ. 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి రూ. 20 లక్షలు, గ్రామంలో వెలుగులు నింపేందుకు హైమాక్స్ లైట్లు ఏర్పాటు కోసం రూ. 6 లక్షలు కేటాయించారు. నిర్మల జగ్గారెడ్డి కొండాపూర్, గొల్లపల్లి సహకార సొసైటీలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గ్రామాభివృద్ధే మా లక్ష్యం" నిర్మల జగ్గారెడ్డి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. గ్రామాల్లో మౌలిక వసతులు, పంచాయతీ భవనాలు, విద్యుత్ లైట్లు, రహదారులు వంటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలులో ఉన్నాయి. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చి వడ్లు అమ్మాలి. మద్దతు ధర, సరైన తూకం అందిస్తాం. దళారుల వద్దకు వెళ్ళవద్దు," అని అన్నారు రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యంరైతులకు కావలసిన సదుపాయాలు ప్రతి కొనుగోలు కేంద్రంలో కల్పిస్తామని ఆమె తెలిపారు. వ్యవసాయం, గ్రామాభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, వ్యవసాయ అధికారి గణేష్, సొసైటీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కొండాపూర్ సొసైటీ సీఈవో సిరాజ్. ఏ ఈ ఓ లు రవి. ప్రేమ్ రాజ్ మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సునీల్. అనిల్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, వినయ్, హాజీ గంగారం, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు



(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారురైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు. వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# గీతం ఆర్కిటెక్చర్ స్కూల్ ను సందర్శించిన పాఠశాలల విద్యార్థులు

**పాల్గొన్న కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి), సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ కళాశాలలు**



**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

విద్యాపరమైన ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా, కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి)లతో పాటు సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను సందర్శించారు. ఓపెన్ హౌస్ లో భాగంగా, సందర్శించడానికి వచ్చిన 11, 12వ తరగతి విద్యార్థులకు ముఖాముఖి ప్రదర్శనల ద్వారా నిర్మాణ అభ్యాసంపై సృజనాత్మక, లోతైన అవగాహనను కల్పించారు. గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థులతో వారు మాట్లాడి, స్టూడియో సంస్కృతి, డిజైన్ ప్రక్రియలు, సృజనాత్మక సమస్య పరిష్కారంపై విలువైన సమాచారాన్ని పొందారు. ఈ సందర్శన ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు యువ అభ్యాసకులలో ఆర్కిటెక్చర్ ను సృజనాత్మక, విద్యాపరమైన అంశంగా ఎంపిక చేసుకోవడానికి ప్రేరణనిచ్చింది. వారి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం డిజైన్ ఆధారిత విభాగాలపై పెరుగుతున్న ఆసక్తిని, అనుభవపూర్వక అభ్యాస విలువను ప్రతిబింబించింది. తదుపరి తరం డిజైనర్లు, ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ చాటిచెబుతోంది





# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి..)

ధైర్యం చెప్పారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సహాయం అందజేశారు.

జర్నలిస్టు ప్రవీణ్‌కు పరామర్శ సైదాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు ప్రవీణ్ ఇటీవల జరిగిన ప్రమాదంలో చేయి విరగడంతో ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విక్రమ్, వినోద్ కుటుంబాలకు ధైర్యంఇటీవలే మరణించిన మంగళారం విక్రమ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ వినోద్ సతీమణి మరణంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారుఎవరికైనా అనారోగ్యం వచ్చినా, ప్రమాదం జరిగినా లేదా కుటుంబంలో మరణం సంభవించినా వారు ఒంటరిగా ఉన్నారని భావించవద్దు. , ప్రభుత్వం వారి వెంటే ఉంటాం. అవసరమైన ఆర్థిక సాయం, ప్రోత్సాహం అందజేస్తాం," అని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. "ప్రజల కష్టాల్లో, బాధల్లో సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తా," అని ఆమె అన్నారుఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, , స్థానిక నాయకులు, మీడియా మిత్రులు, పాల్గొన్నారు.



# బహిరంగ సభకు తరలి రావాలి......



**చేర్యాల , మేజర్ న్యూస్**

పీడిత తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరగనుందని , బహిరంగ సభకు భారీగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ బుధవారం రోజున తెలిపారు .శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26వ తేదీ నాటికి వందేళ్లు పూర్తి అవుతుందని, భారతక మ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ళ నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ఉరి కొయ్యలను ముద్దాడారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా నేనని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ ఒక గుణపాఠం కావాలని అన్నారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు కవులు కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు తమ తమ ప్రాంతాల నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందని, ఎర్ర జెండా నీడలో అమరులైన ప్రతి ఒక్కరికి ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత ఉత్సవాలు ముగింపు బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 17,18న సిద్దిపేట టౌన్, కోహెడ, హుస్నాబాద్ ప్రాంతాలకు సిపిఐ ప్రచార జాత రానున్నట్లు ఈ జాతకు సీపీఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి మంద పవన్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, ఆత్మకూరి హరిక్రిష్ణ, శ్రీరాం మహేష్, సీతారాములు, ప్రేమ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన పైసల్

**అందోల్ మేజర్ న్యూస్:**



చలి పంజా విసురడంతో అందోల్ జోగిపేట మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి. పైసల్ పట్టణంలోని అనాధలకు దుప్పట్లను పంపిణీ చేశారు. మంగళవారం రాత్రి పట్టణంలోని అనాధలు ఎక్కడ ఉన్నారో తెలుసుకొని వారి వద్దకు వెళ్లి బెడ్ షీట్లను అందజేశారు. దీంతో అనాధలు పైసల్ ను అభినందించారు. తన స్నేహితులకు తో కలిసి పట్టణంలోని ప్రధాన వీధులలో నిద్రపోతున్న అనాధ వద్దకు వెళ్లి బెడ్ షీట్లను కప్పి వారిని చలి నుంచి కాపాడారు. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ అనాధలకు తోచిన విధంగా సహాయం చేయడంలోనే ఆనందం ఉందని ఆయన అన్నారు.

# నిమోనియా ముందస్తు గుర్తింపుతో ప్రాణాలు కాపాడవచ్చు

## డా. రవితేజ కోటమర్తి

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



నిమోనియా అనేది ఊపిరితిత్తులను ప్రభావితం చేసే తీవ్రమైన ఇన్ఫెక్షన్ అని, దీన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తుందని మెడికవర్ హాస్పిటల్ పల్మనాలజిస్ట్ డా. రవితేజ కోటమర్తి తెలిపారు. అన్ని వయసుల వారిలో కనిపించే ఈ వ్యాధి, ముఖ్యంగా వృద్ధులు, మధుమేహం లేదా హృదయ సంబంధ వ్యాధులతో ఉన్నవారిలో ప్రమాదకరం అని ఆయన చెప్పారు.

*ప్రధాన లక్షణాలు:*

జ్వరం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి, అలసట, ఆకలి తగ్గడం.కారణాలు:బ్యాక్టీరియా, వైరస్‌లు (ఫ్లూ, కోవిడ్), ఫంగస్, లేదా ఆహారం ఊపిరితిత్తుల్లోకి చేరడం.పరీక్షలు చికిత్స:ఛాతీ ఎక్స్-రే, రక్త/కఫ పరీక్షలతో నిర్ధారణ.యాంటీబయాటిక్స్, యాంటీవైరల్స్, ద్రవాలు, విశ్రాంతి, అవసరమైతే ఆక్సిజన్ సపోర్ట్.ఎప్పుడు ఆసుపత్రిలో చేర్పించాలి:ఆక్సిజన్ స్థాయి 92% కన్నా తక్కువగా ఉన్నప్పుడు, వేగంగా శ్వాస లేదా గందరగోళం ఉన్నప్పుడు.నివారణ:చేతులు శుభ్రంగా ఉంచడం, పొగతాగడం మానడం, పోషకాహారం తీసుకోవడం,న్యూమోకోకల్ ఫ్లూ టీకాలు వేయించుకోవడం."సకాలంలో గుర్తించి చికిత్స ప్రారంభిస్తే నిమోనియా పూర్తిగా నయం అవుతుంది," అని డా. రవితేజ కోటమర్తి తెలిపారు.



# బైపాస్ రోడ్డు పనులు నిర్వహిస్తారా లేదా..

**పనులు ప్రారంభించకుంటే హెచ్ఎండిఏ ఆఫీస్ ముందు కాలనీవాసుల ధర్నా... జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి...**




**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి ముఖ్యమైన బైపాస్ రోడ్డు ఇప్పుడు ప్రజలకు శాపంగా మారింది. సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో రెండు సంవత్సరాల క్రితం ఘనంగా ప్రారంభమైన ఈ రహదారి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. అప్పటి నుంచి రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో రహదారి నరకయాతనగా మారిపోయింది.

ఈ మార్గం సంగారెడ్డి పట్టణాన్ని హైదరాబాద్-ముంబయి జాతీయ రహదారితో కలిపే ప్రధాన రహదారిగా ఉండటంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భారీ వాహనాలు, ఆటోలు, బైక్‌లు ప్రతిరోజూ ఈ మార్గంలో వెళ్తుండటంతో ప్రమాదాలు సంభవించే పరిస్థితులు నెలకొన్నాయి. "రోజూ పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తూ దుమ్ము, గుంతలతో బాధపడుతున్నాం. పాదచారులు నడవడం కూడా కష్టమైపోయింది" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీవాసులు మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. "రహదారి పనులు మొదలు పెట్టి మధ్యలో ఆపేసారు. ఇప్పుడు గుంతలు, మురికితో రోడ్డు పూర్తిగా పాడైపోయింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదు" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ సమస్యలపై స్పందన రాకపోతే హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని వారు హెచ్చరించారు. "అధికారులు కాస్త చొరవ చూపితే పనులు పూర్తవుతాయి. కానీ ఎవరూ ఆసక్తి చూపడం లేదు" అని నివాసులు అంటున్నారు.

ఈ సమస్యపై జిల్లా పాలనాధికారి చొరవ చూపాలని, నిలిచిపోయిన రోడ్డు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. "ప్రజా సమస్యల పట్ల కనీసం స్పందన లేకపోవడం బాధాకరం. రహదారి పనులు పూర్తయ్యే వరకు మేము పోరాటం కొనసాగిస్తాం" అని వారు హెచ్చరించారు. కాలనీవాసులు, బీరప్ప ప్రభాకర్, నరేష్, ప్రసాద్, గురునాథ్, దిషిత్ రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, బాబు, అంజనేయులు ప్రవీణ్, ప్రేమ్కుమార్, రామ్ గోపాల్, రాము, తిరుపతి రెడ్డి యాద గౌడ్, తదితరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఈ పాదయాత్ర నిర్వహించారు.ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారువందేమాతరం 'జైహింద్' నినాదాలతో నగరం మార్మోగింది. తరువాత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తో పాటు దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు . సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి అన్నారు. స్వాతంత్రం వచ్చిన సమయంలో భారతదేశ 536 సంస్థానాలతో చిన్న చిన్న ముక్కలుగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేదని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు.అన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనమైనప్పటికీ మన హైదరాబాద్ సంస్థానం తోపాటు కాశ్మీర్ భారతదేశంలో విలీనం కాలేదని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారతదేశంలో హైదరాబాద్ సంస్థనాన్ని విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. సంస్థానాల విలీనం ద్వారా అఖండ భారతావని నిర్మించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని అన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా, శక్తివంతంగా నిలబెట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి యువత దేశ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూలి సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ, ప్రభుత్వ అధికారులు ఆయన స్ఫూర్తిని తమ కర్తవ్యాల్లో ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. 1947లో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ స్ఫూర్తిని ప్రతి భారత పౌరుడు , ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, అధికారులు ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాన్ని నింపేందుకు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.యువతలో దేశభక్తిని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏక్ బారత్ ఆత్మనిర్భార్ భారత్ పేరట ఈ యూనిటీ మార్చి కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.దేశ సమగ్రత కోసం భావితరాల కు స్వతంత్ర సంగ్రామంలో మహనీయులు చేసిన కృషిని తెలియజెప్పడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దూకదం చేస్తాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం" భారతదేశ బలమని, మన అందరం ఈ దేశానికి వరమని గుర్తిస్తూ సమైక్యతతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమ సమన్వయకర్తగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా యువజన అధికారి, భారత్, , గోల్. జిల్లా యువజన అధికారి ఖాసీం బేగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోట్రైనీ కలెక్టర్లు దీపికా, ప్రతిభ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు , వివిధ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరణ.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



. బుధవారం నాడు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సంగారెడ్డి లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని తెలియజేశారు ఈ ఉత్సవాలలో సీనియర్ సిటిజన్స్ అందరూ పాల్గొనాలని తెలియజేశారు తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007, సీనియర్ సిటిజన్ కొరకు ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. ఈ సంక్షేమ చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి అందరికీ తెలియజేయాలని కోరారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లల వలన ఎదుర్కొంటున్న సమస్యల కొరకు వృద్ధుల పోషణ మరియు సంరక్షణ కొరకు ప్రత్యేకమైనటువంటి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయబడింది ఈ టోల్ ఫ్రీ నెంబర్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సూర్య రావు, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, వయోవృద్ధులు మరియు దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్స్ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్,జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజయ రావు, అశోక్ కుమార్ సంగయ్య కృష్ణ సత్తయ్య నరసింహారెడ్డి, ఖాదర్ మైనుద్దీన్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన నూతన పెయింటింగ్ అసోసియేషన్ సభ్యులు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట నూతన పేంటింగ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పేంటింగ్ యూనియన్ అసోసియేషన్ సర్టిఫికెట్ లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు...అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు...ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనల మేరకు అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారుపెయింటింగ్ రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వం నుంచి లభించాల్సిన సబ్సిడీలు అందజేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ..యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆఫిజ్ అలీ మహుమద్, ఉప అధ్యక్షులు యూసుఫ్ అలీ మహుమద్ ఎన్నిక. ..కార్యక్రమం లో చింత సాయినాథ్, పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, ఖలీమ్ పటేల్, సామీ, డిడిగా నాగేష్, కమిల్, పేంటింగ్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. ..

## సన్న వడ్లకు 500 రూపాయల

# బోనస్ రైతులకు వెంటనే చెల్లించాలి

## మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెండు పంటలు పండించిన వారికి 500 బోనస్ చెల్లించలేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం రవి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాల గౌడ్,కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోడపట్ల మల్లేశం తండ్రి బుడపట్ల ఎర్ర మల్లయ్య80అనారోగ్యంతో మరణించగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిజ్జాసంపత్,మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్, అబ్దుల్ అజీజ్, వెంకట స్వామి గౌడ్, ఉమామహేశ్వర్,నగేష్, అస్నుద్దిన్,శ్రీనివాస్,రాజు, అంజయ్య,నరేందర్ నాయక్,సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పైప్ లైన్ ను తొలగించాలి.....

**మద్దూరు/మేజర్ న్యూస్.....**

తమ ఇంటి మధ్యలో నుండి వేసిన మిషన్ భగీరథ పైపులైన్ ను తొలగించాలని మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నాగిళ్ల అఖిల అనే మహిళ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ కాలి ప్లాట్ లో నుంచి గ్రామానికి వెళ్లే మిషన్ భగీరథ పైపులైను వేశారని తెలిపారు. 2023లో సదర్ ప్లాట్ లో ఇంటి నిర్మాణాన్ని చేపట్టిన సమయంలో పైపులైను తొలగించాలని కోరిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చేసేదేమీ లేక పైప్ లైన్ ఉండగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పైపులైన్ లీకేజీ ఏర్పడడమే కాకుండా తమ ఇంటికి పైప్ లైన్ ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్ లైన్ తొలగించాలని మిషన్ భగీరథ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. పైపులైన్ అధికారులు తొలగించకపోతే దానిని తానే తొలగిస్తానని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్లైన్ తొలగించి తన ఇంటి ముందు నుంచి పైపు లైన్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**




బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అల్లాదుర్గం సిడిపిఓ పద్మలత అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఐకెపి కార్యాలయం లో బాలల పరిరక్షణ బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు చేయడం వల్ల ఏర్పడి అనర్థాలను అంగన్వాడి టీచర్లు.. సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు.. బడి ఈడు పిల్లందరూ బడిలోని ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.. మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు అందరి పాత్ర తప్పనిసరిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.. అంగన్వాడి కేంద్రాలలో అందుతున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు సద్వినిగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో షాకీర్ అలీ. ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. మండల వైద్యాధికారి షర్ఫోద్దిన్.. జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు.. ఐసిడిఎస్ సిబ్బంది పుష్పలత. శ్రీశైల. ఆ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు..




## గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు టీకాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు,పుట్టిన 5 ఏళ్ల లోపు గల పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందని ఏఎన్ఎంరేణుక,గౌరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పుట్టిన పిల్లలకు ప్రతి బుధవారం టీకాలు వేస్తున్నామని చిన్నారులను బరువు గర్భిణీ స్త్రీలకు కావలసిన మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సంతోష,పుష్ప,మమత,రేఖ, గర్భిణీ స్త్రీలకు తదితరులు ఉన్నారు.

## ప్రమదకరంగా సంపు

### పట్టించుకోని అధికారులు, ప్రతినిధులు

**రామాయంపేట మేజర్ న్యూస్**

ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓ సంపు ప్రమదకరంగా తయారైంది. నిజాంపేట మండలం నస్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల అభివృద్ధి కోసం పనులు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారు. ఆ పనుల్లో భాగంగా పాఠశాల ఆవరణలో తీసిన సంపు ప్రమాదకరంగా తయారైంది. సంపుపై ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కాంట్రాక్టర్కు పలుమార్లు చెప్పిన ఏమి ఫలితం లేదు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రక్షణ ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి













## ఘనంగా రుక్మిణి పాండురంగ స్వామి జాతర



# ఘనంగా సింధూర లేపనం పాలాభిషేకం




**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారం లో బస్ స్టాప్ ఆవరణలో నీ హనుమాన్ మందిరం నిర్మించి 18 సంవత్సరాలు కావడం తో హనుమాన్ విగ్రహానికి సింధూర లేపనం మరియు గుడిలోని శివలింగానికి365 లీటర్ల పాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వేద పండితులు వేద మంత్రాలతో శివ లింగానికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు కుల్చారం గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి శివలింగానికి ఏర్పాటుచేసిన క్యూ లైన్ లో నిలబడి పాలాభిషేకాన్ని నిర్వహించారు అనంతరం రంగంపేట పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారిని దర్శించుకుని స్వామివారి ఉపదేశాలు భక్తి శ్రద్ధలతో విని పులకితులు అయ్యారు అనంతరం హనుమాన్ శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలు స్వీకరించి గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన వితరణలో పాల్గొన్నారు కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహిమద్దీన్ ఏఎస్ఐ లక్ష్మి హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కోలాచల శ్రీనివాస శర్మ కృష్ణ శర్మ వడ్ల ప్రభాకర్ జూలకంటి సంగమేశ్వర గంగసాని రాజిరెడ్డి రామకృష్ణ గౌడ్ బొజ్జ వెంకటరమణ వీరేశం మనోహర్ దుర్గ ప్రసాద్ గౌడ్ సార సుదర్శన్ జట్టబోయిన రాజు పాండ్ర వెంకటేశం ఆకుల సిద్ధిరాములు పాండురంగ చారి పట్లూరి నర్సింహులు పెద్దపురం అశోక్ రమేష్ భాస్కర్ రాజేందర్ గౌడ్ తమ్మలి సంతోష్ చౌరి గారి సంతోష్ చింతల యాదగిరి యండుగల కృష్ణ గ్యాస్ కృష్ణ స్వామివారి భక్త బృందం పాల్గొన్నారు

# కరెంట్ షాక్ తో హనుమాన్ భక్తుని మృత్యువాత

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట ఉమ్మడి మండలం నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలాగౌడ్ (53)కంటెంట్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు.రామాయంపేట లోని ఆయన హెూటల్ వద్ద లాలాగౌడ్ తో పాటు వినయ్ లు షెడ్డుకు ఆనుకుని ఉన్న సపోర్ట్ స్టాండ్ ను పట్టుకోగా షాక్ తగిలి పడిపోయారు.వెంటనే తేరుకున్న వినయ్ లాలాగౌడ్ ను తన మెడలోని టవల్ తో పైకి లాగాడు.అప్పటికీ ఆయన ప్రో కూలిపోయాడు .ఇరువురు హనుమాన్ మాల ధరించి ఉన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విప్లవ బాట నుంచి భక్తి మార్గం.

విప్లవ మార్గంలో నడిచిన లాలాగౌడ్ జనజీవన స్రవంతిలో చేరి భక్తిబాట పట్టాడు.ఎంతో కాలంపాటు పీపుల్స్ వార్ మిలిటెంట్ స్థాయి నుంచి ఆర్ వై ఎల్ కమాండర్ వరకు ఎదిగాడు. 1995లో పోలీసులకు దొరికిన లాలాగౌడ్ రియల్ ఎస్టేట్ లో స్థిరపడ్డాడు.పిదప 2023లో రామాయంపేటలోని మెదక్ రూట్లో హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు.అప్పటినుంచి తన భక్తి మార్గాన్ని పెంచిన ఆయన ఇటీవలే పట్టణంలో ఓ హెూటల్ స్థాపించి నడుపుతున్నాడు.హెూటల్ వృత్తిలో స్థిరపడుతున్న క్రమంలో కరెంట్ రూపంలో మృత్యువు ఆయన్ని కబళించింది.

బారీగా తరలివచ్చిన నేతలు,స్నేహితులు.

ఆయన మృతి వార్త తెలిసి పెద్ద సంఖ్యలో నాయకులు,స్నేహితులు తరలివచ్చారు.స్వగ్రామమైన నస్కల్ లో జరిగిన అంత్యక్రియల్లో టి.పి సి.సి కార్యదర్శి సుప్రభాత్ రావు, కాంగ్రెస్,టి.ఆర్.ఎస్ బిజెపి నాయకులు సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు రమేష్ రెడ్డి,దేమే యాదగిరి, చింతల స్వామి, జె శంకర్ గౌడ్ శ్రీధర్ రెడ్డి,నాగరాజు,లింగం గౌడ్, కొమ్మాట సత్యనారాయణ,గా0డ్ల విఠల్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ జితేందర్ గౌడ్, భాదె చంద్రం,అహ్మద్, నిజాంపేట మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,లు ఉన్నారు.

# రోడ్ల కోసం నిధులు మంజూరు చేయండి..

## దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్:...**

దుబ్బాక నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణం కోసం రూ. 175 కోట్లు మంజూరు చేయాలని రోడ్లు అండ్ భవనాలు శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ (ఐఏఎస్ )కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం లోని పలు రోడ్ల నిర్మాణం కోసం హైదరాబాద్ లో వికాస్ రాజ్ ను కలిసి రోడ్ల నిర్మాణం కోసం, నిధుల మంజూరు అవశ్యకతను వివరించారు. అలాగే దుబ్బాక మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ టి కే శ్రీదేవి(ఐఏఎస్) ని కలిసి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 10 కోట్లు మంజూరు కాగా వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని వాటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు. పంట నమోదు కార్యక్రమంను పూర్తి చేయండి.ఇటీవల కొత్తగా పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం తో పంట అమ్మకాలు చేసుకోలేక పోతున్నారని వెంటనే పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ కమీషనర్ గోపి (ఐఏఎస్) కు ఫోన్లో వివరించారు. ఆన్లైన్ లో నమోదు కాకపోవడంతో రైతులు తమ పంట ధాన్యం ను అమ్మలేక పోతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరగా పూర్తి చేస్తామని ఆయన ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.



# కార్తీకమాసాన్ని పూర్ణ కుంభ దీపాలం కరణం

**తూప్రాన్ మేజర్ న్యూస్**



శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం బుధవారం నాచగిరి క్షేత్రంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఉదయాన్నే భక్తులు హరిద్రా నదిలో స్నానమాచరించి దీపాలు వెలిగించి తదుపరి స్వామివారిని దర్శించుకుని సత్యనారాయణ స్వామి వ్రతములు ఆచరించారు సాయంకాలము నిత్య కార్తీక దీపోత్సవంలో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో పూర్ణకుంభ ఆకృతిలో దీపాలంకరణ చేసి స్వామివారికి నీరాజన సేవ తదుపరి ఆకాశదీపారాధన భక్తజనులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ వర్గం తగిన ఏర్పాటు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పాల్గొన్నారు,

# రేషన్ బియ్యం పట్టివేత

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణ పరిధిలో కరీం గూడా చౌరస్తా వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు, సంగారెడ్డి జిల్లా భాష మైలారం నుండి నాందేడ్ వైపు అక్రమంగా తరలిస్తున్న 340 క్వింటాళ్ల నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ ఎస్సై శివానందం , ఎస్సై 2 యాదగిరి తో పాటు పిడిఎఫ్ బియ్యాన్ని జిల్లా ట్రాన్స్కో అధికారులు పట్టుకున్నారు రాసుకోవచ్చు టాస్క్ ఫోర్స్ డిఎస్పి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు నర్సింలు అజయ్ సాయికుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కాటన్ సర్చ్

**తూప్రాన్: మేజర్ న్యూస్**



తూప్రాన్ సర్కిల్ పరిధిలోని మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆద్వర్యంలో కాటన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 67 వాహనాలు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కావలసిన అన్ని పేపర్స్ లు ఉండాలని సూచించారు. బయట రాష్ట్రాల వాళ్ళకి రెంట్ ఇచే ఇంటి యజమానుకు తప్పకుండా సీసీ కెమెరాలు వారి ఆధార్ కార్డు లు ఉంచుకోవాలని అన్నారు.సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐ రంగకృష్ణ, జాన్ రెడ్డి, వెంకట రాజా గౌడ్,ఎస్ఐ సుభాష్ సిఐలు 3 , 10 మంది ఎస్ఐ లు 90 మంది కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసిన యువసేన బాధ్యులు

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రాంగణాన్ని మురళి పంతులు యువసేన పరిశుభ్రం చేశారు.. బుధవారం పేటలోని పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న గ్రామ నాయకులు మురళి పంతులు యువసేన ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల ప్రాంగణంలో స్టోన్ చిప్స్ వేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.. దీంతోపాటు పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.. సేవా భావంతో మురళీ పంతులు యువసేన చేసిన కార్యక్రమాలను ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పలువురు అభినందనలు తెలిపారు..